# NANOS Patient Brochure

# Drusen

*Copyright © 2016. North American Neuro-Ophthalmology Society. All rights reserved. These brochures are produced and made available "as is" without warranty and for informational and educational purposes only and do not constitute, and should not be used as a substitute for, medical advice, diagnosis, or treatment. Patients and other members of the general public should always seek the advice of a physician or other qualified healthcare professional regarding personal health or medical conditions.*

# ఆప్టిక్ డిస్క్ డ్రూసెస్

మిమ్మల్ని పరీక్ష చేసిన వైద్యుడు మీకు ఆప్టిక్ డిస్క్ డ్రూసెన్ ఉందని నిర్ధారించారు. ఆప్టిక్ డిస్క్ డ్రూసెస్ అనేది ప్రొటీన్ లాంటి పదార్థాలు అధిక మొత్తంలో దృశ్య నరం యొక్క ముందు భాగంలోని ఆప్టిక్ డిస్క్ లో పేరుకుపోవటం. దీనికి గల సరైన కారణం మనకు తెలియదు, కానీ దృశ్య నరాలలోకి అసాధారణ మొత్తంలో పదార్థాలు చొరబడుట వలన వస్తుందనుకోవచ్చు.

ఆప్టిక్ డిస్క్ డ్రూసెన్ వ్యాధి మొత్తం జనాభాలో 1% మదికి సంభవించవచ్చు. ఇది కాకాసియన్స్లో ఎక్కువగా కనబడుతుంది. ఆప్టిక్ డిస్క్ డ్రూసెన్ వారసత్వంగా రావచ్చు లేదా క్రొత్తగా రావచ్చు. కుటుంబపరమైన డ్రూసెన్ వ్యాధి క్రోమోజోం సంబంధిత ఆధిపత్య విశిష్ట లక్షణం, అంటే మీ తల్లి లేదా తండ్రి లేదా బిడ్డలలో ఒకరికి ఈ లక్షణాలు ఉండవచ్చు. మూడవ  వంతు కేసులలో ఈ వ్యాధి రండు కళ్ళకు సొకుతుంది.

సాధారణంగా పుట్టిన సమయంలో పిల్లలకు ఆప్టిక్ డిస్క్ డ్రూసెన్ వ్యాధి ఉన్నట్టు కనిపించదు. ఈ డ్రూసెన్ సమయం గడిచే కొద్దీ పెరుగుతూ అసాధారణ స్థాయిలో దృశ్య నరంలో పదార్థాలను పేరుస్తుంది. సగటున 12 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు మొదటిసారి కనిపిస్తుంది. తరచుగా ఆప్టిక్ డిస్క్ అసాధారణంగా ముఖ్య రక్తనాళాల నుండి బహుళ శాఖలు ఉద్భవించి కనపడుతుంది.

కాలం గడుస్తున్న కొద్దీ, ఈ ఆప్టిక్ డిస్క్ డ్రూసెన్ బాగా ఎక్కువగా కనిపిస్తుంది. దైహిక వ్యాధి లేదా కంటి వ్యాధులు ఈ ఆప్టిక్ డిస్క్ డ్రూసెన్ వ్యాధితో అరుదుగా సంబంధ ఉంటుంది.

లక్షణాలు:

సాధారణ కంటి పరీక్ష చేసిన తరువాతగాని ఈ ఆప్టిక్ డిస్క్ డ్రూసెన్ వ్యాధి ఉందని తెలుస్తుంది. సాధారణంగా వ్యాధిగ్రస్థులు ఎటువంటి లక్షణాలు కనపడవు మరియు చూపులో కూడా ఎటువంటి ఇబ్బంది కనపడదు. అప్పుడప్పుడు వ్యాధిగ్రస్థులకు చూపు కొన్ని సెకన్లపాటు మినుకు మినికు మంటూ ఉంటుంది. కొన్నిసార్లు సూక్ష్మ దృష్టి లోపం కూడా గమనించవచ్చు. డ్రూసెస్ తో కూడిన ఆప్టిక్ డిస్క్ యొక్క ఎత్తులో papilledema లా ఉండవచ్చు. అంటే కపాలంలో ఒత్తిడి పెరుగుట వలన దృశ్య నరం వాయటం. దీనిని వెంటనే న్యూరాలజిస్ట, న్యూరో సర్జన్ అల్పు సంప్రదించాలి.

రోగ నిర్ధారణ:

ఆప్టిక్ డిస్క్ డ్రూసెన్ అనేది తలలోని దృశ్య నరంలో నిక్షిప్తమై ఉండవచ్చు లేదా తలలోని దృశ్యనరం యొక్క ఉపరితలంపై ఉండవచ్చు. ఈ డ్రూసెన్ అనేది పైన్ ఉంటే ఆప్తల్మోస్కోపిక్ పరీక్షలో దృశ్య నరం యొక్క ఉపరితలంపై పసుపు రంగులో మెరిసే పదార్థం కనపడుతుంది. ఒకవేళ ఈ డ్రూసెన్ దృశ్య నరంలోపల నిక్షిప్తమై ఉంటే, అది ఆప్తల్మోస్కోపిక్ పరీక్షలో కనపడదు. అల్ట్రాసౌండ్ పరీక్ష ద్వారా గురించవచ్చు.

ఒకవేళ రాళ్ళతో కూడిన డ్రూసెన్ కనుక ఉంటే, అది కంప్యూటర్ టొమోగ్రఫి (సి.టి) స్కానింగ్ ద్వారా కనిపెట్టవచ్చు. పరాధీయ నరములలో లోపాన్ని కనుగొనుటకు కంటి పరీక్ష తప్పనిసరిగా చేయవలెను.

రోగ నిరూపణ:

చాలమది ఆప్టిక్ డిస్క్ డ్రూసెన్ వ్యాధిగ్రస్థులకు కేంద్ర దృష్టి సాధారణంగానే ఉంటుంది. అయితే 70% మంది వ్యాధిగ్రస్థులు కొంత మధ్య దృష్టిని పోగొట్టుకుంటున్నరు. ఈ దృశ్య లోపం సాధారణ స్థాయి నుండి దృశ్య క్షేత్రంలో తీవ్రమైన నిర్మాణం వరకు ఉంటుంది. ఆప్టిక్ డిస్క్ డ్రూసెన్ వ్యాధిగ్రస్థులకు నాన్ ఆర్టరిక్ ఆంటీరియర్ ఇస్కీమిక్ ఆప్టిక్ న్యూరోపతి, రెటీనాశాఖ అంతర్నాళాలలో అడ్డు మరియు రెటీనా కేంద్ర అంతర్నాలాలలొ అడ్డు వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువ.

చికిత్స మరియు నిర్వహణ:

ఈ వ్యాధికి ప్రామాణిక చికిత్స లేదు. అయితే జాగ్రత్తగా కంటి చూపును పర్యవేక్షించటం ద్వారా దృశ్యలోపాన్ని పెరగకుండా చూసుకోవచ్చు. అరుదుగా కొరొయెడల్ నియో వాస్కులర్ మెంబ్రేన్ అను కొత్త రక్త కణాలు ఈ దృశ్య నరం దగ్గర పెరుగుతాయి. ఈ C.N.V.Mకు రక్తసిక్త ధోరణ్ ఉంటుంది మరియు ఆకస్మిక దృశ్య లోపానికి కారణం కావచ్చు. ముందుగా ఈ C.N.V.M. ఉందని కనుగొనుట చాలా అవసరం. ఎందుకంటే తరువాత రక్తస్రావం వల్ల కలుగు నష్టాలను అరికట్టేందుకు ముందుగా చికిత్స తీసుకోవచ్చు.

తరచుగా అడుగు ప్రశ్నలు:

నాకు ఈ ఆప్టిక్ డిస్క్ డ్రూసెన్ వ్యాధి ఎల అభివృద్ధి చెందింది?

ఆప్టిక్ డిస్క్ డ్రూసెన్ అనేది ప్రొటీన్లాంటి పదార్ధాలు అధిక మొత్తంలో దృశ్య నరంలో చేరుట వలన వస్తుంది. ఈ పదార్ధానికి కారణం తెలియదు. కొంతమందిలో ఇది వారసత్వంగా రావచ్చు. మరికొంతమందిలో క్రొత్తగా రావచ్చు.

మా వైద్యుడు నా ఈ రోగ పరిస్థితిని ఎలా నిర్ధారిస్తారు?

మీ వైద్యుడు మీ పరిస్థితిని ఆప్తాల్మోస్కోపిక్ పరీక్ష ద్వారా లేదా అల్ట్రా సౌండ్ స్కానింగ్ లేదా సి.టి. స్కానింగ్ ద్వారా గుర్తిస్తారు.

ఈ వ్యాధి ఇంకా ఎక్కువ అవుతుందా?

ఆప్టిక్ డిస్క్ డ్రూసెన్ పరిమాణం సమయం పెరుగుతున్న కొద్దీ పెరుగుతుంది.

నా ఈ పరిస్థితి నా కుటుంబ సభ్యులను ప్రభావితం చేస్తుందా?

అవును. ఇది వారసత్వం లేదా తల్లి తండ్రుల నుండి సోకవచ్చు. వ్యాధిగ్రస్థులు తమ రోగ నిర్ధారణ పరీక్షల గురించి తమ కుటుంబ సభ్యులకు తెలియచేస్తే వారుకూడా పరీక్ష చేయించుకునే అవకాశం ఉంటుంది. ఈ వ్యాధి నాలుగు సంవత్సరాల కంటే చిన్న పిల్లల్లో కనపడదు.

నా పరిస్థితిని నా గురించి ఆలోచించే వైద్యులకు లేదా కుటుంబ సభ్యులకు తెలియచేయమంటారా?

అవును. ఈ విధంగా చేస్తే మీ వైద్యులకు, మీ కుటుంబ సభ్యులకు ఈ వ్యాధి రోగ నిర్ధారణ గురించి తెలుస్తుంది. మీకు papilledema లేదు అని తెలియపర్చాలి.

ఈ వ్యాధి పెరగకుండా నేను ఏమైన జాగ్రత్తలు పాటించాలా?

లేదు. దీని పరిమాణం పెరగకుండా ఉండటానికి ప్రామాణిక మార్గం లేదు.

ఈ పరిస్థితికి ఏదైన చికిత్స ఉందా?

ప్రస్తుతానికి ఈ వ్యాధికి ప్రామాణిక చికిత్స లేదు.

ఈ వ్యాధికి చికిత్స లేకపోతే, నేనిఉ క్రమం తప్పకుండా కంటి పరీక్షలు ఎందుకు చేయించుకోవాలి?

ఈ వ్యాధి సోకిన కొంతమంది వ్యాధిగ్రస్థులకు, దృశ్య నరం ప్రక్కన అసాధారణ రక్త నాళాలు పెరుగుతూ చివరకు రక్త స్రావంకు దారితీస్తుంది. కొత్త రక్తనాళాలు పెరిగితే, వాటికి రక్తస్రావం జరగకుండా లేజర్ చికిత్స తీసుకోవాలి. క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి. వీటితోపాటు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు కూడా చేయించుకోవలెను.